# తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ



# వరి పంటకు

## మద్దతు ధర (క్వింటాలుకు)

గ్రేడ్ 'ఎ' రకానికి రూ. 1770/-
కామన్ రకానికి రూ. 1750/-
**(KMS 2018-19)**




రైతు వివరముల నమోదు ప్రక్రియ




బ్యాంక్ పాస్ పుస్తకము వివరముల నమోదు ప్రక్రియ



ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, చెత్త, తాలు, మట్టి పెడ్డలు, రాళ్ళు లేకుండా శుభ్రపరుచుట



కొనుగోలు కేంద్రంనందు ధాన్యం తూకము చేయుట

## వరి పంటకు కనీస మద్దతు ధర ఖచ్చితంగా మీరు పొందాలంటే

ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, చెత్త-తాలు, మట్టి పెడ్డలు, రాళ్ళు లేకుండా శుభ్రపరచాలి

| నాణ్యతా ప్రమాణాలు | గరిష్ఠ శాతం |
|---|---|
| తేమ | 17.0% |
| చెత్త, తాలు | 1.0% |
| మట్టి పెడ్డలు, రాళ్ళు | 1.0% |
| చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగుతిన్న ధాన్యం | 5.0% |
| పూర్తిగా తయారుకాని, ముడుచుకుపోయిన ధాన్యం | 3.0% |
| తక్కువ రకముల మిశ్రమం | 6.0% |
| (చెడిపోయిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం 4% మించకూడదు.) | |

మద్దతు ధర పొందుటకు రైతు ఈ కింది వివరాలను ధాన్యం కోనుగోలు కేంద్రంలో అందజేయాలి

1) ఆధార్ కార్డు 2) గ్రామ రెవెన్యూ అధికారి ధృవీకరణ పత్రం 3) భూమి వివరాలు 4) బ్యాంకు ఖాతానంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ (బ్యాంకు పాస్ పుస్తకం కాపీ జత చేయాలి) 5) బ్యాంకులో ఖాతా పని చేస్తున్నట్లుగా బ్యాంకు అధికారులచే ధృవీకరించబడాలి 6) రైతు మొబైల్ నంబర్ (లేని పక్షంలో) తమ కుటుంబ సభ్యుల మొబైల్ నంబర్‌ను తెలియ జేయాలి

✦ రైతులకు కనీస మద్దతు ధర, ఇతర ఫిర్యాదుల కొరకు

టోల్ ఫ్రీ నంబర్ : 1967/1800 425 00 333
వాట్సప్ నంబర్ : 7330774444
ఫ్యాక్స్ : 040-23312590

తెలంగాణ ప్రభుత్వం

పౌరసరఫరాల శాఖ కార్యాలయం

సోమాజిగూడ, హైదరాబాద్ 500082

పత్రిక ప్రకటన : తేదీ : 29.09.2018

# ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు సన్నాహాలు

# వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభం

# రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు

# 5 కి.మీ.కు ఒక కొనుగోలు కేంద్రం

# జిల్లాల్లో ధాన్య సేకరణ కమిటీలు

# ఫిర్యాదుల కోసం ట్రోల్‌ఫ్రీ నెంబర్

# ఖరీఫ్ కార్యాచరణపై జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

# నిర్వహించిన పౌరసరఫరాల శాఖ కమిషనర్ శ్రీ అకున్ సబర్వాల్

ఈ ఏడాది ఖరీఫ్‌లో భారీగా ధాన్యం దిగుబడి అవుతున్న నేపథ్యంలో, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారికి కనీస మద్దతు ధర లభించేలా తెలంగాణ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది.

ఖరీఫ్ కార్యాచరణపై జాయింట్ కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్లతో కమిషనర్ శ్రీ అకున్ సబర్వాల్ శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కనీస మద్దతు ధరపై రైతుల్లో అవగాహన కల్పించేలా రూపొందించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు.

ధాన్యం సేకరణ వ్యవహారం లక్షలాది మంది రైతులతో కూడిన అంశం కారణంతో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

రైతులకు అందుబాటులో ఉండే విధంగా 5 కిలోమీటర్లకు ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, వచ్చే నెల నుండి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో స్థానిక అవసరాలను బట్టి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పౌరసరఫరాల సంస్థ 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించిందని ఇందులో అక్టోబర్‌లో 5, నవంబర్‌లో 14, డిసెంబర్‌లో 12, జనవరిలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేశామని అన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు రైతులు వేచి చూడవల్సిన పరిస్థితులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ గారు అధికారులను ఆదేశించారు.

**కనీస వసతుల ఏర్పాటు :**

కేంద్ర ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులను చైతన్యపరచాలి. వాతావరణ పరిస్థితుల ఆధారంగా దిగుబడి ఎంత వస్తుందో క్షేత్రస్థాయిలో సంయుక్త కలెక్టర్ల ద్వారా అంచనాలు రూపొందించి ఆ మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

గోదాములను దృష్టిలో పెట్టుకొని కనీసం 500 నుంచి 1000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేలా ఐదు కిలోమీటర్లకు ఒక ధాన్యం కొనుగోలు కేంద్రం ఉండేలా చర్యలు తీసుకోవాలి.

పిపిసిల్లో తేమకొలిచే యంత్రాలు, ప్యాడి క్లీనర్స్, విన్నోవింగ్ మిషన్లతో పాటు తాగునీరు, టాయిలెట్స్ వంటి కనీస వసతులు ఏర్పాటు చేయాలి.

**ధాన్య సేకరణ కమిటీలు :**

జాయింట్ కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లాస్థాయిలో ధాన్య సేకరణ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి. ఈ కమిటీలో డీసీఎస్ఓలు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్లు, మార్కెటింగ్, ఆర్‌టీఏ అధికారులు, వ్యవసాయ శాఖ, డిఆర్‌డిఎ, ఐటిడిఎ, ఎఫ్‌సిఐ, ఎస్‌డబ్ల్యూసి, సిడబ్ల్యూసీ విభాగాల జిల్లా స్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారు. కొనుగోలు కేంద్రాలు, ధాన్య సేకరణ రైతులకు కనీస మద్ధతు ధర కల్పించడం, తదితర అంశాలను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ధాన్య రవాణా, పర్యవేక్షణ, రైతులకు కనీస మద్ధతు ధర, ఇతర ఫిర్యాదులకు సంబంధించి కంట్రోల్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేసుకోవాలి.

**పెరిగిన మద్ధతు ధర ధర :**

| | |
|---|---|
| **'ఏ' గ్రేడ్ క్వింటాలు** | **: రూ. 1770** |
| **సాధారణ రకం క్వింటాలు** | **: రూ. 1750** |

గత ఏడాది కంటే ఈ ఏడాది వరి ధాన్యం కనీస మద్ధతు ధర సాధారణ రకం క్వింటాలుకు రూ.1550 నుండి రూ.1750కి, గ్రేడ్-ఏ రకం క్వింటాలుకు రూ.1590 నుండి రూ. 1770కి పెరిగింది.

ధాన్యం విక్రయించిన రైతులకు కనీస మద్దతు ధరను తప్పనిసరిగా చెల్లించాలి. కొనుగోలులో దళారుల ప్రమేయం లేకుండా చూడాలి.

కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు జాబ్ చార్ట్ ఇవ్వడం జరిగింది. దీనికి ప్రకారం ప్రతి కేంద్రంలో ఐదుమంది ఉండాలి. ధాన్యం ఎంత కొనుగోలు చేశాం, ఎంత తిరస్కరించింది, చెల్లింపులు వంటి వాటిని ఆన్‌లైన్‌లో ఏ రోజుకారోజు పొందుపరచాలి.

ధాన్యం కొనుగోళ్లపై ఐకెపి, పీఏసి, పౌరసరఫరాలు, ఎఫ్‌సిఐ సాంకేతిక సిబ్బందికి కేంద్రాల ఏర్పాటుకు ముందే శిక్షణ ఇవ్వాలి. జిల్లా స్థాయిలో జేసీల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ఖరీఫ్ కార్యాచరణ ప్రకటించాలి.

ధాన్యానికి కనీస మద్ధతు ధర, ఇతర ఫిర్యాదుల కోసం హైదరాబాద్‌లోని పౌరసరఫరాలభవన్‌లో ట్రోల్ ఫ్రీ నెంబర్ 180042500333 ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే జిల్లా స్థాయిలో కూడా టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసుకోవాలి.

ముఖ్యంగా స్టోరేజ్ స్పేస్, గోనెసంచులు, ధాన్యం రవాణా, సీఎంఆర్ కేటాయింపులపై జాయింట్ కలెక్టర్లు, అధికారులు ప్రధానంగా దృష్టి సారించాలి.

**ప్రభుత్వ గోదాముల తర్వాతే ...**

మిల్లర్ల నుండి సేకరించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను స్టోరేజ్ చేయడానికి ప్రభుత్వ గోదాములకు తొలి ప్రాధాన్యత నివ్వాలి. ప్రాధాన్యక క్రమంలో సిడబ్ల్యుసి, ఎస్‌డబ్ల్యుసి, ఎఎంసి గోదాముల తర్వాతే ప్రయివేట్ గోదాములను పరిగణనలోకి తీసుకోవాలి.

గోనె సంచుల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ధాన్యం దిగుబడిని దృష్టిలో పెట్టుకొని ప్రాధాన్యత క్రమంలో జిల్లాల వారీగా గన్నీ సంచులను కేటాయించడం జరిగింది.

34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణకు 8.59 కోట్ల గోనె సంచులు అవసరమవుతాయి. ధాన్యం కొనుగోళ్లకు ముందుగానే ఆయా కేంద్రాల్లో గోనె సంచులను అందుబాటులో ఉంచాలి.

<u>**నోట్ :**</u>
1) శనివారం నాడు ఎన్‌ఐసి నుండి జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కమిషనర్ అకున్ సబర్వాల్.
2) కనీస మద్దతు ధరలపై రైతుల్లో అవగాహన కల్పించేలా రూపొందించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న కమిషనర్ అకున్ సబర్వాల్, ఇతర ఉన్నత అధికారులు.

---

పౌరసరఫరాల శాఖ కార్యాలయం నుంచి జారీచేయబడినది.